కథ

# మతో శ్రాము

అమ్మా నీకు ఫోన్. లేవని చెప్పేయనా?" గ్రైండర్ చప్పళ్ళో కలిపి ఒక గావుకేక.

'ఎవరో కనుక్కో!'

'యు.ఎస్. నుంచిటమ్మా! అన్నయ్య ఫ్రెండట. లోపలికిస్తున్నా తీసుకో'. లోపలికి వెళ్ళి ఫోన్ అందుకున్నా.

'ఎవరండీ?'

'నేను ఆంటీ! డాక్టర్ వర్మని. రాము స్నేహితుడిని. హ్యూస్టన్ నుంచి మాట్లాడుతున్నా'.

నాకొక్కసారి గుండె ఝల్లుమంది. రాము ఎలాగున్నాడు? పక్కన నిలబడి మాట్లాడినంత స్పష్టంగా చక్కటి గొంతు వినిపిస్తోంది.

'రాము ల్యాబ్‌లో వున్నాడాంటీ! నేను మద్రాసు ఐ.ఐ..టి లో ఎం.టెక్. అయ్యాక ఇక్కడ స్పెషల్ టైప్ బ్యాటరీ సిస్టమ్స్ మీద డాక్టరేట్ చేసి బెల్ ల్యాబ్స్‌లో పనిచేస్తున్నాను. ఎనిమిది గంటలు దాటితే మీరుండరని చెప్పాడు రాము. అందుకే నన్నే మాట్లాడేయమన్నాడాంటీ!'

'అవునయ్యా! పొద్దున పూట కొంచెం తొంద రలో వుంటాను. ఇంతకీ ఏమిటీ విశేషం? అని అడిగాను. ఈ లోపలే ఏ శారదా! ఆ గ్రైండరు కట్టేయవే. తరువాత రుబ్బుతాను' అని 'మా గోలంతే చెప్పండి' అని అడిగా.

'నేను చాల ముఖ్యమైన విషయం మీతో మాట్లా డాలని కాల్ చేశాను. మీరు ఒక్క ఐదు నిమిషాలు స్థిమితంగా కూర్చుంటే మాట్లాడతాను" అన్నాడు. అంత మర్యాదగా ఆ పిల్లవాడు అడుగుతుంటే కాదనలేక హాల్‌లో సెటిలయ్యా.

'ఆంటీ నేను పది సంవత్సరాల నుంచి యు.ఎస్. లో పనిచేస్తున్నా. మా అమ్మా వాళ్ళు బందరులో వుంటారు. నా భార్య కూడా ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్. ఇద్దరం డాక్టరేట్ అయ్యాక ఇక్కడ పని చేస్తున్నాం. ఇద్దరికీ చెరో రెండు వేల డాలర్లు వస్తున్నాయి. పాప హారతికి ఐదేళ్ళు. బాబు భరత్‌కి మూడేళ్ళు.

నేనడిగా 'గ్రీన్ కార్డు వుందా?'

'ఎనిమిదేళ్లు అయిందాంటీ వచ్చి.'

'ఇంక ఏమిటయ్యా నీ ప్రాబ్లం?' అన్నీ బాగానే వున్నాయిగా?'. నేను చేయగల సాయం ఏముం టుందబ్బా? మామూలుగా అయితే నేను పెళ్ళి కాని అమెరికా అబ్బాయిలకి సంబంధాలు చూస్తూ వుంటా కూడా. మరి ఈ బాబుకి ఏం సాయం చేయగలను? కొద్ది క్షణాలు అర్థం కాలేదు.

అవతలి నుంచి ఒక సన్నటి నవ్వు వినిపించింది. 'మా ఇద్దరికీ కూడా ఇండియా మీద చాలా బెంగగా వుంటుందాంటీ! వసుధా వాళ్ళ అమ్మా నాన్నగారూ, అంటే మా అత్తగారూ వాళ్ళూ బాగా కలిగిన కుటుంబం. వాళ్ళకు వసుధ ఒక్కతే పిల్ల. మమ్మల్ని ఇండియా వచ్చి ఏదైనా ఇండస్ట్రీ పెట్టమని చాలా రోజులుగా అంటున్నారు. ఇక్కడ రెండు మూడు ప్రాడక్ట్స్‌కి మంచి టెక్నాలజీ డెవలప్ చేశాను. వాటికి ఇంటర్‌నేషనల్‌గా, ముఖ్యంగా యూరోపియన్ మార్కెట్స్‌లో చాలా ప్రాస్పెక్ట్స్ వున్నాయి. నా దగ్గర మంచి టెక్నాలజీకి సరిపడా ఫైనాన్సెస్ కూడా వున్నాయి. కాబట్టి మన వూళ్ళోనే ఒక ఇండస్ట్రీ పెట్టాలని వుందని మొన్న రాముతో అంటే వాడప్పుడు చెప్పాడాంటీ- మా అమ్మానాన్నా కూడా ఐ. ఐ.ఎస్.సి. లో డాక్టరేట్ చేసి హైదరాబాద్‌లో చిన్న యూనిట్ పెట్టుకుని ఇంకా చిన్నగానే వున్నారని. నాకు చాలా ఆశ్చర్యం వేసింది ఇన్నేళ్ళ స్నేహంలో వాడొక్కసారి కూడా మీ యూనిట్ గురించి చెప్పలేదు. '

ఇంతలోనే బల్ల మీద పర్సులోంచి ఒక వంద రూపాయిల నోటు తీసుకొని అమ్మా' నాకు టిఫిన్ బాక్స్ వద్దు' అని సంజ్ఞలు చేస్తూ అదొక్క నోటే వుందని గోల చేస్తున్నా వినకుండా స్కూటర్ వేసుకొని చిన్నది వెళ్ళిపోయింది. 'ఆ! చెప్పవయ్యా! చెప్పు వింటున్నా'.

'ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా తయారు చేశానండీ!'.


చాలా సంతోషమయ్యా! మీలాంటి టాలెంటెడ్ కుర్రాళ్ళంతా పరాయి దేశానికి సేవ చేస్తున్నారని నేను ఆగస్టు 15, జనవరి 26 లాంటి పుణ్యతిథుల్లో బాధపడిపోతుంటాను. పోనీలే మీలో కొద్దిమందైనా 'డర్టీ ఇండియా'లో ఏముందని అనకుండా వద్దామనుకుంటున్నారు కాస్త నయమే. కానీ మీకు మాలాంటి సామాన్యులు చేయగల సాయం ఏముంటుంది? మేమంతా చిన్న చిన్న యూనిట్స్ పెట్టుకుని చిన్న చిన్న ఆశలతో బ్రతుకుతూ, తెలుగు సినిమాలో హీరోయిన్‌లా ఇంకా చిన్నవాళ్ళలానే బ్రతికేస్తున్నాం. నువ్వేమీ అనుకోకపోతే మా టైం ప్రకారం ఆదివారం రాత్రి 10 గంటలకు ఫోన్ చేయి. అప్పుడన్నీ వివరంగా మాట్లాడుకుందాం. అప్పుడు ఆ టైమంతా నాదే. చాలా ఖాళీగా వుంటాను'.



## ఇమేజ్ దెబ్బతింటుందనేమో!

వంద ఎలుకల్ని తిన్న పిల్లి పుణ్యక్షేత్రానికి బయలుదేరిందట. కెరీర్ మొదట్లో 'బందిష్' అనే సినిమాలో వేశ్య పాత్ర ధరించడానికి ముంబయ్‌లోని కమాటిపురలోని రెడ్ లైట్ ఏరియా అంతా తిరిగి వచ్చిన జుహీచావ్లా ఇటీవల 'వాస్తవ్' అనే సినిమాలో వేశ్య పాత్ర చెయ్యనని చెప్పింది. కారణమడిగితే, వాళ్లుమాట్లాడే అశ్లీలమైన భాష నచ్చక ఆ క్యారెక్టరు వదిలేశానంది. తొడలు, భుజాలు కనిపించేలా బట్టలు వేసుకుని చెట్ల చుట్టూ తిరిగి పాటలు పాడే సినిమాలలో నటించడానికి లేని అభ్యంతరం ఇప్పుడేమిటో?

**దర్రిద్రుల కొంపకి పెద్ద కోడలిగా వెళ్ళడం, లేని వాళ్ళింట్లో చివరి ఆడపిల్లగా పుట్టడం, హైదరాబాద్ లాంటి నగరంలో చిన్న యూనిట్ పెట్టుకోవడం ఒకటేనా? పారిశ్రామిక రంగం ఇంతలా వుంటే తెలివైన యువత అమెరికాకు ఎందుకెగబడదు?**



## సోమరాజు సుశీల

'సరే కానీ రాము చెప్పాడాంటీ! అప్పుడు అమ్మ అందరికీ(స్తుత్తివేసే)సమయం! నీకు లైన్ దొరకదని'

'సర్లేవయ్యా! పదిన్నర మధ్య ఫోన్ ఎంగేజ్ పెట్టనులే!' ఇలాంటి వెధవ ఇన్ఫర్మేషన్ అంతా నీకు బాగా ఇచ్చినట్టు వు.'న్నాడు మా వాడు అనుకొని ఫోన్ పెట్టేశా.

ఆరే అప్పడే తొమ్మిదయిపోయిందే! ఇంకా స్నానమే కాలేదు. కంగారుపడుతూ లేవబోయా. మళ్ళీ ఫోన్.

'ఎవరూ?'

'నేనమ్మా! వాచ్‌మేన్‌ని. యాసిడ్ వచ్చిందమ్మా,

'వస్తే తీసుకో. నేను వచ్చి మునగాలా?'

'కాదమ్మా రిక్షావాడు 150 అడుగుతున్నాడు'.

'ఇప్పటికిప్పడంటే ఎలాగయ్యా? వాడిని ఆగమను. నేవచ్చి ఇస్తా. ఆఫీసు తెరవకుండా డబ్బులంటే ఎలా?

'పోనీ నా దగ్గర వున్నాయి ఇవ్వమంటారామ్మా!'

'ఆ.. ఇవ్వు. ఇంక అడగడం ఎందుకు?' కర్మ. చివరికి వాచ్‌మేన్‌కి కూడా చులకనయిపోయావనుకొని నిట్టూర్చి లేస్తున్నా.

ఇంతలోనే మావారు చిద్విలాసంగా సిగరెట్ పీలుస్తూ 'రెడీయా!' అవడిగారు.

'ఆ రెడీయే!' దేనికి? అందరి బుర్రలూ పగుల గొట్టడానికి!'

'సరెలే నేపోతున్నా ఫ్యాక్టరీకి. నువ్వు ఆ పనేదో పూర్తి చేసి రా!' అని హడావిడిగా నాలుగు పేపర్లూ, రెండు మేగజైనులూ మడతలు పెట్టుకుని బుద్ధిగా చంకలో పెట్టుకుని, పక్కాయన కారెక్కి వెళ్ళిపోయారు. అహా! ఈయన ఎంత అదృష్టవంతులు? ఏ గొడవా లేదు కదా! వెడుతూనే తన రూంలో సెటిలయిపోయి కాఫీల మీద కాఫీలు త్రాగుతూ ఏమిటో ఆలోచించుకుంటూవుంటారు. ఏమన్నా అంటే, టైంకి ఫ్యాక్టరీకి వెళ్ళడం ఎంత అవసరమో ముప్పావుగంట లెక్చరిస్తారు.

మొత్తానికి చ్చచీచెడీ తెమిలి, దీపం పూజ అయ్యిందన్పించి, రెండు క్యారియర్లు సర్ది కారులో పెట్టి 'పద గోవిందూ!' అన్నా.


'అమ్మా డీజిల్!'

'ఇప్పటిదాకా ఏం చేశావయ్యా! నా మొఖం చూస్తేనే అన్నీ గుర్తొస్తాయా? ఆలస్యం అయిపోయిందని అక్కడ అయ్యగారు అరుస్తూ వుంటారు. ఇంతకీ ఫ్యాక్టరీ వరకు వెళ్ళవచ్చా?

'వెళ్ళవచ్చమ్మా!

'ఆ! పోనీ! అక్కడికి వెళ్ళాక పోయించుకో. ఈలోపల ఆగిపోతే చూద్దాంలే' అని ఏదో స్తోత్రం చదువుకుంటున్నట్టు వటిస్తూ అనుకున్నాను. వీడికి కూడా ఎక్కడ చెప్పిచచ్చేది డీజిల్‌కని వుంచిన నోటు చిన్నది ఎగరేసుకుపోయిందని!

నేనెంత ఆలస్యంగా ఫ్యాక్టరీకి వస్తే అందరికీ అంత పండుగ. అందరూ చాలా సేపట్నించి పని చేస్తున్నట్టుగా ముఖాలు పెట్టి సీరియస్‌గా వున్నారు. టైం చూశాను. పావు తక్కువ పది. నాకు బాగా తెలుసు వీళ్ళు పని మొదలుపెట్టి ఐదు నిమిషాలైనా అయ్యుండదని. సర్లే పొద్దున్నే ఎందుకు నెగెటివ్ థింకింగ్ అనుకొని, నా రూమ్ తాళం తీసి పర్సు అక్కడ పడేసి టి.వి. ఆన్ చేసుకుని సోఫాలో కూలబడ్డాను. బెల్ నొక్కితే వచ్చాడు మాకు అత్యంత ప్రీతిపాత్రమయిన ఆఫీస్ మేనేజర్ కమ్ అసిస్టెంట్ కమ్ అక్కౌంటెంట్ కమ్ టైపిస్ట్ కమ్ నా పీఏ.



## అమితాబ్ ఆశయం

ఈమధ్య కేరళ రాజధాని తిరువనంతపురంలో జరిగిన 51 రోజుల సూర్యఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అమితాబ్ బచ్చన్ ఇలా అన్నాడు. అమెరికాలో విమానాల అమ్మకం తర్వాత ఎక్కువ విదేశీ కరెన్సీని సంపాదించేవి సినిమాలేనట. మనంకూడా అలాంటి. స్టేజికి ఎదగడానికి కృషిచేయాలని హితవు చెప్పాడు. ఆశయం మంచిదే. కానీ ఐదుపాటలు ఆరు ఫైట్లు ఫార్ములాతో పడికట్టు సినిమాలు తీసే మనవాళ్లకు ఇదంతా తలకెక్కుతుందా?

'ఏమయ్యా రాజూ! ఏమన్నా ఫోన్‌లు వచ్చయా?

'ఆ! ఒక్కటి ఒచ్చిందమ్మా!'

'ఎక్కడి నుంచి?'

'ఇంటి నుంచి'

'ఇంతలోనే ఇంటి నుంచి ఫోనేమిటయ్యా?'

'బోర్ పాడయిందటమ్మా! పెద్దమ్మ గారు చేశారు. ఆలీకి ఫోన్ చేయమన్నారు'.

'ఊ సర్లే!'

వాలోనేననుకుంటువ్నాను–ఇవాళ ఏం వారం? శుక్రవారం. ఇంకా రెండు రోజులు గడవాలి. ఇవాళ ఏమీ డిస్పాచెస్ లేవు. కోర్టు కేసులు లేవు. మీటింగులు లేవు. హాయిగా కూర్చుని మొన్న అనుకున్న ప్రాజెక్ట్ రిపోర్ట్ కంప్లీట్ చేస్తా. మంచి మూడ్ వచ్చింది. సరిగ్గా బుర్ర పని చేయాలే కాని, ఎంతసేపు అది రాసి ఆడిటర్ గారికి ఇచ్చేస్తే, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ కలిపి బ్యాంక్‌కి ఇచ్చేయవచ్చు.

ఇంతలోనే బయట గోల. వచ్చి చూస్తే సైకిల్ దగ్గర ఒకడు కాకీ బట్టలు వేసుకొని అరుస్తున్నాడు. ఫ్యూజులు తీయనివ్వకపోతే పోలెక్కి తీస్తావని. నేను వెళ్ళి ఏమిటి రాజూ గొడవ?' అడిగాను.

'కరెంటు వాళ్ళటమ్మా. ఫ్యూజులు తీసుకెడతారట!'

'ఎందుకు? మొన్న చెక్కు వెనక్కి వస్తే డి.డి. కట్టేశాంగా.'

'అది కట్టామమ్మా. కానీ మళ్ళీ కొత్త డిపాజిట్ 30 రోజుల లోపులో కట్టాలని నోటీస్ ఇచ్చారు గదమ్మా'

'అవును! దానికి ముప్పై లాస్ట్‌డేట్‌గా!' ఫ్యూజులు తీసేయటమేమిటి?

'రేపు సెలవటమ్మా! అందుకని',

'ఓ అదా వుండు. ఏమయ్యా! మాకు 30 వరకు టైం వున్నది కదా! డిపాజిట్ కోసం ఫ్యూజులు తీసుకెళ్ళిపోతారా?'

మాకెం తెలుసండీ! మా ఏ.డి. గార్నడగండి. నాకు ఈ కాగితం ఇచ్చి అన్ని ఫ్యూజులూ తీసెయ్యమన్నారండీ!'

స సరే మీ ఏ.ఇ. గారి నెంబర్ చెప్పు నేను మాట్లాడతా.' 'ఆరు లేరండి, అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పోయిందంటే వెళ్ళారు.

'ఇదిగో అబ్బాయ్ నీవు ఒంటి గంటకు రా! అప్పటికి డిపాజిట్ చెల్లించి రశీదు చూపిస్తా'. అయినా బిల్లులేవీ పెండింగ్ లేనప్పుడు డిపాజిట్‌కి ఇంత గోల ఏమిటి?

'మాకేం తెలుసండి, మా ఏ.ఇ. గార్ని అడగండి.

'మీ ఏ.ఇ. లేడన్నావుగదయ్యా?'

'మీరు కట్టేసి రసీదు అట్టుకురండి, నేను రెండు గంటలకు వచ్చి కనెక్షన్ ఇస్తానండి.'

'మరి ఇవాళ పని ఎలా జరుగుతుందయ్యా? మీ బాబు వచ్చి చేస్తాడా?'

'ఏవండోయ్ మాటలు సరిగ్గా రానివ్వండి!'

'సర్లే నువ్వు ఫ్యూజులు తీయి, నేను పోలీసులకి ఫోన్ చేస్తా. మరీ ఇంత అరాచకమా?'

ఇంతలోనే ఒక కొత్త హీరోహోండా మీద తళతళలాడుతూ ఒక కుర్ర ఏ.ఇ. గారు వచ్చారు.

'ఆ కాకీ శాల్తీ' చూడండి సార్! ఈ అమ్మ పోలీసులని పిలుస్తాదంట!' అన్నాడు.

'అవును సార్! ముప్పయ్ లాస్ట్‌డేటని నేనుంటే ఇరవై తొమ్మిది ప్రొద్దున్నే కరెంటు పీకేస్తానంటా దేమిటండీ?'

'లేదమ్మా రేపు సెలవు కదా!'

'రేపు సెలవైతే ఎల్లుండి రండి! నా ముఖం చూసి ఏమనుకున్నాడో ఏమో, 'పోనీ చెక్కు ఇచ్చేయండి. మంగళవారం కలెక్షన్‌కి వస్తుంది' అన్నాడు. హమ్మయ్య! విజయగర్వంతో లోపలికి నడవబోయాను.

'అమ్మా! కాకీవాడి పిలుపు. 'థాయ్ పైసలు'.

'ఈసారి ఫ్యూజులు పీకడానికి వచ్చినప్పుడు టిఫిన్ కూడా చేసి పెడతాలే. ఈసారికి వెళ్ళిరా!' అని లోపలికి వెళ్ళి లక్ష్మి కాఫీ తీసుకురా! అని ఒక్క అరుపు అరిచి గడియారం వంక చూశా. అప్పడే పదకొండు గంటలు.

పోస్టాఫీసుకి వెళ్ళినవాళ్ళు తిరిగి వచ్చారా?'

'రెడ్డి వెళ్ళాడమ్మా! ఇంకా రాలేదు',

'అప్పడే ఎందుకొస్తాడు? పోస్ట్‌మేన్ మా వీధి చేరడానికి అరగంట ముందు చేరతాడు',

ఇంతలోనే మా సూపర్‌వైజర్ రత్న వచ్చింది. 'మేడమ్ రెండు ఫేస్‌లే వస్తున్నాయి. ఫర్నేస్ ఆపేయ్యనా?'

'ఎప్పట్నించి?'

'ఇప్పడే మేడం'.

'ఆపెయ్యండి.'

'ఎక్కడన్నా తాళాలు వున్నాయేమో చూడు'.

'అప్పడే ఎందుకు మేడం తాళాలు?'

'భజన చేయడానికి'. ఖర్మ. ఈకాలం పిల్లలకు తెలుగు అర్థమైచావదు. నాకేసి అదోలా చూసి వెళ్ళిపోయింది. ఛా ఈ కరెంటు వాడితో నా మూడంతా పాడైపోయింది. ఈపాటి రెండు ఫేసుల కరెంటుకి పీకేసామని బెదిరింపు. పీకెయ్యమనాల్సింది. ఇంతలోనే కరెంటు పోయింది. చిమ్మ చీకటి. ఈ వాస్తు పేరు చెప్పి, అన్ని కిటికీలు, తలుపులూ ఇటికలతో మూసేసి, ఈశాన్యం వైపు మాత్రం చిన్న తలుపు పెట్టాం. కలసి రావడం మాటేమో కాని, కరెంటు పోతే ఒకళ్ళకి ఒకళ్ళు కనపడం.

'రెడ్డీ! జనరేటర్ ఆన్‌చేయి!'

'డీజిల్ అయిపోయిందమ్మా!'

'అదేమిటి? నిన్న సాయంత్రం పది లీటర్లు తెప్పించాంగా!'

'ఇప్పడే బాబు కారులో పోసుకొని అర్జెంటు పనుందని వెళ్ళిపోయారమ్మా!'

'సర్లే కరెంటు ఆఫీసుకి ఫోన్ చేయి. ఐదు నిమిషాల్లో కరెంటు వచ్చింది. హా! హా! కరెంటు దేవత వచ్చింది. హారతిచ్చి పని మొదలుపెట్టండి. ఇంతలోనే రత్న సంతోషంగా వచ్చింది.

'మూడు ఫేసులూ వస్తున్నాయి మేడమ్' అని.

'ఏ.ఇ. గార్కి ఫోన్ చేసి పార్టీ అడుగుదాంలే! వెళ్ళి ఆ పని సంగతి చూడు' అని పంపించేశాను.

ఇంలోనే ఎవరో లూవా దిగుతున్నారు. నాకు కంగారుపట్టుకుంది.

చూడు రాజూ ఎవరో?'

'కంగారు లేదమ్మా! కొరియర్ వాడు. రాజమండ్రి నుంచి డబ్బు పంపానని నిన్న ఫోన్ చేశాడు కదమ్మా లక్ష్మీపతి'.

'మరి నాకెందుకు చెప్పలేదు?'

చెప్పితే తిడతారని చెప్పలేదమ్మా!'

'డబ్బు పంపిస్తే ఎందుకు తిడతావయ్యా?'

'కాదండీ. మరి ఇరవై వేలు వసూలు అయ్యాయటండీ! ఆళ్ళ జీతాలు పోను 16 వేలకి డి.డి. తీద్దామనుకున్నాడంటండీ! జీప్ ఫెయిలయ్యి 2వేలు ఖర్చయిందటండీ! ఇంక పన్నెండు వేలు పంపిస్తున్నాడట! రెండు వేలు ఖర్చులకి వుంచుకుని. నువ్వు ఇవన్నీ అమ్మ గారికి చెప్పకు. నేను ఉత్తరంలో రాస్తాలే' అని చెప్పాడండి.

ఉత్తరం చదివా. "మేడం గార్కి నమస్కార ములు. పన్నెండు వేలకు డి.డి. పంపుతున్నాను. మిగతా దానికి పండగెళ్ళాక రమ్మన్నారు.". ఏ పండగో రాయడేం? ఈ సరుకిచ్చి ఇప్పటికి ఆరు పండగలెళ్ళిపోయాయి. ఎంత వసూలు అయిందో లేదు. ఎంత ఖర్చయిందో లేదు. 'మన ప్రొడక్ట్సు చాలా బావున్నాయని అందరూ అంటున్నారు, (ఎవరు? వీళ్ళింట్లోవాళ్ళా?!) 'కానీ టీ.వి.లో ఎడ్వర్టయిజ్‌మెంటు ఇస్తే బాగుంటుందని అందరూ అంటున్నారు. మళ్ళీ వారం కొంత పంపగలను. తప్పులుంటే క్షమించగలరు.– ఇట్లు లక్ష్మీపతి". వీడి అసాధ్యం కూల! తప్పులున్నా క్షమించమంటాడే మిటి? ఏం తప్పులు చేస్తున్నాడో ఏమిటో? "పి.ఎస్. మొన్న బోస్ గారు 30 శాతం డిస్కౌంటు ఇస్తే పెద్ద ఆర్డరు పెడతామన్నారు. ఇవ్వమంటారా? కిందటేడాది మార్చిలో ఇచ్చినదాన్ని పేమెంటు వచ్చేవారంలో ఇస్తానన్నారు. గమనించగలరు. ఇంకో కంపెనీ వాళ్ళు డీలర్లందరికీ శాంతి భవన్‌లో డిన్నర్ ఇచ్చి బ్రీఫ్‌కేసులు గిఫ్ట్ ఇచ్చారు. మన కంపెనీ కూడా ఏదైనా ఇస్తే బాగుంటుంది. సార్‌తో ఆలోచించండి. తప్పులున్న క్షమించండి".

రాజుని కేకేసి 'ఇదిగో డిపాజిట్ చేసి 12 వేలకి పి.ఎఫ్. డి.డి. తీసుకోవయ్యా. మొన్న నోటీసు వచ్చింది కదా! 30 లోపల కట్టకపోతే ప్రాసిక్యూషన్ అట. 'సరేనమ్మా' అని రాజు తిరుగు టపాలో తిరిగి వచ్చాడు.

'ఏమయింది, మన బ్యాంకులో పని ఇంత తొందరగా అయిపోయిందా?'

'లేదమ్మా! డిపాజిట్ చేశాక ఆఫీసరు గారు చెప్పారు, మొన్న ఇన్వర్డ్స్ డెబిట్ చేశారంటమ్మా! మన అకౌంటులో 14 వేలు ఇర్రెగ్యులర్‌గా వుందట! ఈ చెక్కు పోను 20 వేలు తెమ్మన్నా రమ్మా!"

"మరి నువ్వు చెప్పావా! పి.ఎఫ్. కట్టకపోతే చాలా ప్రమాదమని?"

"చెప్పానమ్మా అలాంటిది ఏమన్నా వుంటే మీ మేడమ్ గారిని రమ్మను. నువ్వు వస్తే ఎలాగన్నారు!"

నేను పైకెళ్ళి ఫోన్ చేశాను. 'ఏమిటి సార్ కొంత డిపాజిట్ చేశాం కదా! పి.ఎఫ్. చాలా ప్రాబ్లమ్‌గా వుంది. కట్టకపోతే చాలా కష్టం. మీరిదొక్కటయినా ఒప్పుకోవాలి".

"నాకు పవర్స్ లేవు మేడం.

'పోనీ సి.ఎం. గారు వున్నారా?"

"లేరండి. గౌహతీ ట్రైనింగ్‌కి వెళ్ళారు.

"ఎన్నాళ్ళండీ?"

"పదిహేను రోజులు".

"మరి పోనీ మేనేజర్ గారున్నారా?"

'లేరండి హెడ్డాఫీసుకి వెళ్ళారు".

"మరి ఎలాగండి?"

"మీరు ముందు ప్లాన్ చేసుకోవాలమ్మా! ఆఖరి నిమిషంలో వచ్చి మమ్మల్ని అడిగితే ఎలాగా? మీ లిమిట్స్‌లో మీరు ఎకౌంట్స్‌ని నడపలేకపోతు న్నారు. మేమసలు లిమిట్స్ తగ్గించేద్దామనుకుం టున్నాం. మీ టర్నోవర్సు తగ్గిపోయాయి",

"కాదు సార్! మాకు రావాల్సినవి చూడండి! పద్దెనిమిది లక్షల వరకూ వున్నాయి. మేం తీసు కున్నది 10 లక్షలే గదా!"

"కాదండీ 10 లక్షల 14 వేలు".

"పద్నాలుగు వేలకి ఎక్కడికి పారిపోతామండీ? ఇది ఒక్కటి పాస్ చేయండి. మళ్ళీ వారంలో ఒకటిన్నర పేమెంటు వస్తుంది" అన్నా.

"సర్లెండి పంపండి' అని తక్కువ ఫోన్ పెట్టే శాడు.

అక్కడికి సంతోషించి, 'రాజూ పరుగెత్తు! రమ్మ న్నారు' అని చెప్పి మళ్ళీ పనిలో పడ్డా.

కాసేపటికి రాజు గంటులా ముఖం పెట్టుకుని వచ్చాడు.

'ఏమిటయింది మళ్ళీ?'

'అమ్మా! మీరు తిట్టనంటే చెబుతా. నిన్న మీరు గుంటూరు పంపమన్న 100 కిలోలు రాజమండ్రి పంపానమ్మా!'

'అదేమిటయ్యా! అలా ఎలా జరిగింది?"

'నేను రాసుకొనేటప్పుడు పొరపాటుగా రాసుకు న్నానమ్మా! సాయంత్రం ఏడయిపోయింది కదమ్మా బుక్ చేసేటప్పటికి'.

'సర్లే ఒక్కసారి ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసుకి వెళ్ళి చూడు. అదృష్టం బాగుంటే ఇంకా అక్కడే వుండి వుండవచ్చు'.

పావు గంటలో మహదానందంగా వచ్చాడు. 'అమ్మా మనం చాలా అదృష్టవంతులం. ఇంకా లోడ్ కాలేదు. కరెక్ట్ చేసి వచ్చేశానమ్మా!"

'ఇదిగో రాజూ! ఇంకోసారి ఇలా జరిగితే వూరుకోను! బుర్రలు ఎక్కడ పెట్టివస్తారయ్యా? మీరు ఒక్క పని సవ్యంగా చేయలేరు!"

అప్పటికే లంచ్ టైమయింది. అందరూ భోజనాలకి కూర్చున్నారు. ఈయనకి వడ్డించి నేనూ కూర్చున్నాను. ఇంతలోకి మళ్ళీ రాజు వూడిపడ్డాడు.

"ఏం పుట్టి మునిగిందయ్యా మహానుభావా!"

'ఏ.సి.టి.వో. గారు వచ్చారమ్మా!'

'ఎందుకయ్యా రిటర్న్సు ఇచ్చాంగా!'

'కానీ డబ్బు కట్టలేదు కదమ్మా!'

సర్లే ఈయన ముందు ఎందుకు మాటలని, మీరు చేసెయ్యండని' చెప్పి ఆఫీసులోకి వెళ్ళాను.

'నమస్తే మేడం బాగున్నారా! చిన్న అమౌంటు డ్యూ మేడం!"

'ఎంత?'

'డెబ్బయ్ వేలు'.

'అబ్బ అంత సేల్స్ అయిందా?' అని ఒక్క క్షణం గర్వపడ్డాను. 'మొన్న మీరు రిటర్న్సు ఫైల్ చేయండి, డబ్బు తర్వాత కట్టొచ్చు అన్నారు అదండీ! మొన్న బిల్ చేస్తే ఇవాళ డబ్బులు ఎక్కడినుంచి వస్తాయి?'

'అవుననుకోండి. కానీ మా ఆఫీసర్ గారు డ్యూస్ అన్నీ 30 లోపల కలెక్షన్ చేయమన్నారండీ'.

'మేం ఎక్కడినుంచి తేవాలండి బిల్ చేసిన మూడు నాలుగు నెలలకు కాని మాకు డబ్బులు రావు కదా?'

'మీరు కట్టనక్కరలేదండీ, చెక్కులు ఇస్తే చాలు.'

'ఎలాగియ్యమండీ అన్నీ బ్యాంకు నుంచి తిరిగి వెడతాయి కదా!'

'అవ్వకుండా చూసుకోండి. మూడు రోజులు టైం వున్నది కదా?'

నేనన్నాను, 'పోనీ పదో తారీఖు వేసి ఇస్తాను తీసుకోండి, మాకు పన్నెండుకల్లా కొంత పేమెంట్స్ వస్తాయి'.

'కుదరదండీ! మా డ్యూటీ మేం చేయాలి కదండీ! 30 లోపల డబ్బులు వచ్చినా రాక పోయినా మా డ్యూటీ మేం చేయాలి కదా మేడం!'

'అవును లెండి. చెక్స్ తిరిగి వెడితే మా బ్యాంకు వాళ్ళు కోప్పడుతున్నారయ్యా! డబ్బులు లేనప్పుడు ఎందుకు చెక్కులు ఇస్తారని?' ఇంకా వాళ్ళకి సమాధానం చెప్పే ఓపిక లేకపోయింది. రెండు చెక్కులు ఇచ్చి మా రూంకి వచ్చి భోజనం అయిందనిపించా!

** ** ** ** **

వార్తలు వస్తున్నాయి హిందీలో. 'లఘు ఉద్యోగ్' దేశానికి వెన్నెముకట! వీరు– ప్రభుత్వం వారు



### నావన్నీ ఒరిజినల్

పెరుగుతున్న కాంపిటీషన్‌ని తట్టుకోవాలంటే ఎవరి పంథాలో వారు తంటాలు పడాల్సిందే. ఎప్పటిక ప్పుడు ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి అయిపోతున్న కొత్తకొత్త తారల పోటీని ఎలా తట్టుకుంటున్నారని, ఎర్రటి ఒంటిలో పగడంలా మెరిసిపోతున్న రాశిని ప్రశ్నిస్తే, ఆ వచ్చే వాళ్ళందరూ గుజ్జులేని ములక్కాడ ల్లాంటివారని, గట్టిగా నమిలితే పిప్పే మిగులుతుందనీ తనుమాత్రం అలాకాదని తనవన్నీ ఒరిజినల్ అనీ, తనదంతా ఒరిజినల్ అని నొక్కి చెప్పింది.

ఎన్నెన్నో రాయితీలు ఇస్తారట! ఆర్థిక మంత్రి గారి ఉవాచ. ఆలోచిస్తున్నా- ఏం రాయితీలిస్తున్నారబ్బా? నాకేమీ అనుభవంలోకి రావడంలేదే? మూడు కోట్ల పెట్టుబడి వరకు చిన్న పరిశ్రమగా గుర్తించారట! మహా బాగు. దీనివల్ల మాకేమిటి లాభం? వడ్డీ రేటు ఒక్క శాతం కూడా తగ్గించరు కదా? యూనిట్ మూతబడిపోతున్నా , కాంపౌండింగ్ మానరు కదా? వర్కింగ్ క్యాపిటల్‌లో కలపక మానరు కదా? అరిచి గీపెట్టినా, నన్ను కప్పేటంత స్టాక్స్ , మా ఎస్టేట్ అంతా కొనేటంత బిల్ పెండింగ్ వున్నా, ఒక్క పదివేల కోసం ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ముష్టివాళ్ళ లాగా తిరగాల్సిందే కదా! మాకు ఇవ్వాల్సిన వాళ్ళు మాట్లాడరు. మేము ఇవ్వాల్సిన వాళ్ళు నిలబడరు. ఈ చిన్న యూనిట్లన్నీ- "లేని వాళ్ళింట్లో చివరి ఆడపిల్లగా పుట్టి, అంతకన్నా దరిద్రుల కొంపకి పెద్ద కోడలిగా వెళ్ళినట్టున్నాయి". పైగా ఈ నాయకమ్మన్యులందరికీ, ఎంతో నచ్చిన ఊతపదాలు చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి, మహిళాభ్యుదయం వగైరా..వగైరా. ఇన్ని బలహీనతలు కలిస్తే ఒక్క గొప్ప శక్తి తయారవుతుందని ప్రభుత్వం వాళ్ళ ఆశో ఏం పాడో!

ఇంతలోనే మా ఫ్రెండ్స్ ఆరుగురొచ్చారు. అందరికీ తలొక చిన్న యూనిట్ వుంది. ఇక్కడికి వచ్చిన కొత్తలో అందరూ ఎంత దర్జాగా, ఉత్సాహంగా వుండేవాళ్ళో. ఇప్పుడు అందరి జుట్లూ తెల్లబడిపోయాయి. అప్పుడు అందరూ పెద్ద పెద్ద ఉద్యోగాలు మానేసి వచ్చినవాళ్ళే. ఇప్పటికీ ఇంకా కొందరు స్కూటర్లెక్కే తిరుగుతున్నారు.

'మేడం! రేపు మన అసోసియేషన్ హాల్లో మీటింగ్ వుంది.'చిన్న తరహా పరిశ్రమలు–సమస్యలు'. మన మినిస్టర్ గారు వస్తున్నారు. మన అసోసియేషన్ని మన సమస్యల గురించి సమాచారమడిగారు' .

'వాళ్ళకు తెలియదుటండీ!

'తెలుసండీ! కానీ మన సలహాలకి కొంత విలువ వుంటుంది కదండీ!'

'ఇలా మనతో చర్చించారంటే, అవతల వాళ్ళకి పరపతి పెరుగుతుందేమోకాని, మనకి ఒరిగేదేముందండీ?'

'అలా అంటున్నారేమిటి?' మీరే ఇలా డీలా పడిపోతే ఎలా?' 'మనమే కదా రాబోయే తరాలకి ఆదర్శం! '

'సర్లెండి! మనలాంటి వాళ్ళని ఆదర్శంగా తీసుకుంటే ఇంక దేశంలో ఒక్క ఇండస్ట్రీ రాదు.

'అవునూ! ఎంతసేపూ కోట్లు సంపాదించిన వాళ్ళ గురించే చెప్తారు కానీ, ఇలా మనలా విజయమో! వీరస్వర్గమో' అని తెగించి పోరాడేవాళ్ళని ఎవరూ గుర్తించరేమిటండీ!?'

'ఆ! మనకన్నీ మరణానంతరం అవార్డులే ఇస్తారులే! మిసెస్ సుబ్రహ్మణ్యం గారూ! ఏమయింది ఇంతకీ మీ బ్యాంక్ అప్లికేషన్?'

'ఏమీ కాలేదండీ! వేరే కొలేటరల్ సెక్యూరిటీ అడుగుతున్నారు. ఇచ్చిన అప్పుకి మూడు రెట్ల.. పట్నపు ఆస్తి తనఖా పెట్టాలట!'

'అవన్నీ వుంటే మనం కూడా బ్యాంకు వాళ్ళ లాగా కాలుమీద కాలు వేసుకొని హాయిగా కూర్చుని యూనిట్లు ఎలా నడపాలో సలహాలిచ్చేవాళ్ళంగా!

'ఇవన్నీ మాట్లాడడానికైనా మీరు తప్పక రావాలి'.

'ఏమనుకోకండి. నేను వస్తే మీ పనులు కావు. మళ్ళీ మీరే నన్ను తిట్టుకుంటారు'అని చెప్పి వచ్చిన అతిథుల్ని మర్యాద చేసి, 'నెలకు మూడు వానలు కురియుచున్నవా! మంత్రీ కురియుచున్నవి అంటే కురియుచున్నవి, రాజా కురియుచున్నవి అంటే కురియుచున్నవి అని పాడి పంపేయండి' అన్నాను. అందరూ తలా ఒక్క కప్పు కాఫీ తాగి వెళ్ళిపోయారు.

ఇంతలోకే ఫోన్ ట్రింగ్‌మన్నది.

'ఏంటి రాజూ!'

'మీకు ఫోనుటమ్మా? వీరాస్వామి గారట!'

'ఏం చెప్పావు?'

'చూసి చెప్తానన్నానమ్మా!'

'ఏంటి చూస్తానన్నావు? మనది సెక్రటేరియట్టా! నేనున్నదో లేదో తెలియకపోవడానికి! ఇవ్వు'.

'నమస్కారం స్వామి గారు! అవునండీ! రెండు నెలల నుంచి పంపలేకపోయాను. గురువారం నాటికి పంపిస్తాను. అవును. అసలు ఇచ్చేస్తానన్నాను. కానీ ఇంకా ఏమీ చేయి తిరగడంలేదండీ! కనీసం నవంబర్ అయినా వచ్చేటట్టుంది. మీరు ఎవరినీ పంపక్కరలేదు. నేనే పంపిస్తా. వుంటా!"

నిజంగా మనుష్యుల్లో దేవతలుంటారంటే ఇదివరలో నమ్మేదాన్ని గాదు. కాని నన్ను నమ్మి నాకు డబ్బిచ్చిన వాళ్ళలో అంతో ఇంతో అంశ వుండేదనిపిస్తుంది. ఇంతలోకే ఫ్యాక్టరీ వాళ్ళ అబ్బాయి వచ్చాడు.

'అంటీ డాడీ అడగమన్నారు. రెండు వేలున్నాయేమోనని'.

'నా దగ్గరేం లేవయ్యా! ఏమిటంత అర్జెంటు?'

'మళ్ళీ చెప్తాను ఆంటీ!' అంటూ పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయాడు.

వాళ్ళకీ మాకూ ఇరవై ఏళ్ళుగా స్నేహం. అప్పట్లో ఆయన హెచ్.ఎం.టి. లో సీనియర్ మేనేజర్‌గా వుండేవాడు. ఉద్యోగం మానేసి ఈ యూనిట్ పెట్టుకున్నాడు. తిండికీ, బట్టకూ లోటు లేదు కానీ, అదేధ్యేయం అయితే ఇన్ని బాధలెందుకు? ఇంత శ్రమ ఎందుకు?

ఇహ సాయంత్రం అయిపోతోంది. పిల్లలంతా అలసినట్టయిపోయారు. ఒక్కొక్కరినే పిలిచి పని అప్పజెప్పకుని రూమ్ తాళాలు వేసుకొనిబయలుదేరేసరికి ఆరు గంటలయింది.

ఇంతలోకే అత్తగారి ఫోన్. 'అమ్మాయి! కావలి నుంచి సుగుణా, పిల్లలూ వచ్చారు. వచ్చేటప్పుడు కాఫీ పొడి, ఒక లీటర్ పెరుగు తీసుకురా.'


'ఎప్పుడు అడ్మిషన్స్?'

'మంగళవారమంట'

'మరి ఇప్పట్నించే ఎందుకు వచ్చారబ్బా! సర్లే ఆవిడను ఎందుకు ఇబ్బంది పెట్టడం? ఏభై ఏళ్ళు వచ్చినా నేను ఇంకా మా అత్తగారికి అమ్మాయినే. వచ్చేటప్పడికి నవ్వుతూ ఎదురొచ్చింది సుగుణ.

'వదినా నీకొక సర్ప్రైజ్. నేను వంట పూర్తి చేశా'.

చెప్పొద్దు. నాకాపిల్లని ముద్దుపెట్టుకోవాల్సించింది. 'చాలా థ్యాంక్స్ సుగుణా. అయినా నేను చేసేదాన్నిగా!' ఒక్క నిమిషం నడుం వాల్చి పడుకున్నా. మగత నిద్దట్లో చిన్న కల. గబుక్కున ఎవరో కొట్టినట్టు మెలకువ వచ్చింది. మా అమ్మ ఎందుకు అన్ని నీతులు మారిపోసిందో? "సంజ నిద్దురపోతే దద్దిరంబు వచ్చున్ దానన్" కుమార



## స్టైలుమార్చిన సల్మాన్

దేశ విదేశాలలో స్టేజి ప్రదర్శనలివ్వడానికి మన తెలుగు నటీనటులకు ఖాళీవుండదుగాని, హిందీ వాళ్లు తరచూ వెళుతూ వుంటారు. ప్రజాసేవకోసం కాదు సుమా! కేవలం డబ్బుకోసమే. అలా వెళ్లినప్పుడు ప్రదర్శన ఆఖరులో సల్మాన్‌ఖాన్ తను వేసుకున్న టీషర్ట్ విప్పేసి కండలు తిరిగిన ఛాతీపై చుట్టూ గుమిగూడిన కుర్రపిల్లల్తో ముద్దులు పెట్టించుకుని, అందులో నచ్చిన పిల్లకి ఆ టీషర్ట్ ప్రజెంట్ చేయడం అలవాటు. కాని ఈ మధ్య అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఇచ్చిన ప్రదర్శనలో టీషర్ట్ బదులు చిన్న చేతిరుమాలు ఇచ్చాడట.

శతకం గుర్తొచ్చి తక్కున లేచి కూర్చున్నాను.

రాత్రి భోజనాల దగ్గర ఈయన అడిగారు 'పొద్దున ఎవరిది ఫోన్? రాము గాడేనా? ఎలా వుందట వాడి ప్రాజెక్ట్? పొరపాట్నయినా పిల్లాడు ఎలాగున్నాడని అడగరు కదా!!'

'రాము కాదు. వాడి ఫ్రెండ్ వర్మట. మన వూరు వచ్చి ఏదైనా ఇండస్ట్రీ పెట్టి దేశాన్ని ఉద్ధరించాలని కలలు కంటున్నాడు. నా సలహా కోసం చేశాడు'.

హు! నీ సలహా అడిగితే దిబ్బ రొట్టె భాయం అన్నట్టు వుంటుంది.(మనం బెంగుళూరులోనే వుండుటచే ఈపాటికి 20 అప్లికేషనులు, ఐదారు ఫారిన్ ట్రిప్పులు అయినా వుండి వుండేవి.)

'ఫర్వాలేదులెండి. మన సంగతి తెలిసే రాము నా సలహా అడగమన్నాడు. మీది కాదు మన ఫ్రెండ్సంతా చూడండి. ఎంచక్కా ఫ్రిజ్‌లో పెట్టిన కూరల్లా వాడకుండా, ఎండకుండా వున్నారు!'

'ఏమే అమ్మా! నీ బెంగుళూరు ఫ్రెండ్సే అలా వుంటే అమెరికా ఫ్రెండ్స్ ఎలా వున్నారే?'

'ఆ! ముక్క, మానె పరిపోయాయో, లేదోనని వారం తర్వాత కొత్త ఆవకాయ జాడీ మూత తీస్తాం చూడు. అలా ఘుమఘుమలాడుతున్నారు!'

'అమ్మకెప్పుడూ తిండిరంధే నాన్నా! మరి మీరెలా వున్నారే!'

'మూడెండలు ఎండిన మాగాయ ముక్కల్లా వున్నాం సరేనా?'

'నువ్వేమీ అలా లేవు. గుత్తి మామిడి కాయలా వున్నావు. పాపం నాన్న గోలే నీకు. నీకాయన ఏం చేసినా బాగానే వుంటుంది'.

ఇద్దరూ ఏదో గుస గుసలాడుకుని నవ్వుకుంటున్నారు.

'ఏం చేస్తాం! ఈ సమస్యలన్నీ మనకొక్కళ్ళకే ఏమిటి? అంతా గ్లోబల్ ఫినామినా. అందుకే రోజూ అన్ని పేపర్లూ క్షుణ్ణంగా చదవమంటాను'.

'ఆరు పేపర్లు కంఠతా పట్టడం తప్ప నాకు వేరే పనులేమీ లేవా? మీకంటే కుదురుతుంది'.

రాత్రి పదిన్నరకి రాము ఫోన్. 'అమ్మా! వర్మని మళ్ళీ చేయమన్నావట!'

'అవునా! నీకు మన దేశంలో పరిస్థితులు బాగా తెలుసుగా– పిల్ల వచ్చిందన్న తర్వాత ఆడపెళ్ళివారి ప్రవర్తనలా వుంటుంది ఇక్కడ మన వాతావరణం. ఒక్కసారి తలదూరే వరకే ఎవరి సహాయమైనా, గౌరవాలైనా! ఆ తర్వాత మన పాట్లు మనకి తప్పవు. యూనిట్ చిన్నదైనా, పెద్దదైనా సమస్యలు ఇంచుమించు ఒక్కటే'.

నేనేమో అబద్ధాలాడి లేనిపోని రంగుల వాతావరణం సృష్టించలేను. నిజం చెప్పి ఎవరినీ నిరుత్సాహపర్చలేను. మంచి టెక్నోక్రాట్ అయి, డబ్బున్నంతమాత్రాన ఇండస్ట్రీ బాగా నడపగలనను కోవడం భ్రమ. అతనిలో నలుగురిని కలుపుకుపోగల మనస్తత్వం, జీవితం మీద బోలెడు ఆశ, ఏదో సాధించాలనే తపన, తన ప్రాడక్ట్ మీద ఎంతో నమ్మకం, ప్రేమా, మానావమానాలని లెక్కజేయని దైర్యం, నాలుగు తన్నులు తినో, తన్నో పని చేసుకురాగల నేర్పూ, ఒకవేళ అన్నీ పోయినా బతకగలమనే విశ్వాసం వుంటే ఇక్కడికి రమ్మను. అంతేగాని, డబ్బుంది కదా అనిగాని, మంచి ప్రాడక్ట్ వుంది కదా అనిగాని, డబ్బున్నఅత్తగారు వున్నారు కదా అనీ కాదు. ఇవేవీ మనదేశంలో ఇండస్ట్రీ నడిపేందుకు పనికి రావు. ఈ లక్షణాలు ఆ మనిషిలో వున్నాయనిపిస్తే రమ్మను. ఆ! అన్నట్టు ఒకవేళ రాదల్చుకుంటే అదే ఫీల్డ్‌లో వున్న పెద్ద ఇండియన్ బిజినెస్ హౌస్‌తో కలవమను. అప్పుడే సుమారైన ప్రాజెక్టులు బాగా నడుస్తాయి. చాలా పనులు మీవల్ల కావు.ఇవన్నీ చెబితే అతను ఏం అనుకుంటాడోనని మళ్ళీ ఫోన్ చేయమన్నా!'

'సర్లేవే! నేను చెప్తా. ఆలోచించుకోమంటా. వుంటా.–బై.'

పడుకునేటప్పుడు ఈయన అంటున్నారు 'ఎందుకలా ఊరికే కంగారు పడతావు! డిసెంబర్ 16 నుంచి నీకు చాలా బాగుంటుంది!'

'హు! పాతికేళ్ళ నుంచి వింటున్నా ఈ మాట. ఏం! అప్పుడు గురుడు 11వ ఇంట వుంటాడా?'

ఏదో ఒకటి చెప్పకపోతే తెల్లవార్లూ నేను పచార్లు చేస్తూనే వుంటాగా మరి!!

దీన్ని చిన్న పరిశ్రమ అంటారా! మహాశ్రమ అయితేను!

## తన రేటు అదేనంటున్న చాందిని

ఈమధ్య కొన్ని పత్రికలలో తనురేటు పెంచేశానని వచ్చిన వార్తలకు స్పందిస్తూ శ్రీసీతారాముల కళ్యాణం చూతము రారండి హీరోయిన్ చాందిని అదంతా వదంతేనని, తన రేటు ఇంకా అంతేనని చెప్తుంది. అయినా చేసిన ఒక సినిమాకే రేటు పెంచేస్తారా ఎవరైనా అనికూడా ప్రశ్నిస్తోంది. ఇంతకీ మనలో మనమాట ఆ రేటెంతో చెప్తారా? అని అడిగితే అబ్బా ఆశ, తనతో సినిమాతీస్తే చెప్తానంది.





## విలాస ప్రియ ప్రీతిజింటా

మణిరత్నం 'దిల్‌సే' (తెలుగులో ప్రేమతో) సినిమా చూసిన ఎవరికైనా ప్రీతిజింతా అంటే ఎవరో చెప్పనక్కరలేదు. సిమ్లాలో పుట్టి ఢిల్లీలో పెరిగి బాలీవుడ్ చేరిన ఈ బొండు మల్లె లాంటి పిల్ల ఢిల్లీలో ఉండగా కిషన్ కుమార్ (గుల్షన్ కుమార్ తమ్ముడు) తోను, చంద్రమార్ సింగ్‌తోను ప్రేమాయణం వెలగబెట్టి, ఇప్పుడు తాజాగా అజయ్‌జడేజాకి క్రికెట్‌లో పర్సనల్ ట్రెయినర్‌గా ఉన్న ఆండ్రూ అనే ఆస్ట్రేలియన్‌తో తిరుగుతోంది. వివరాలడగ్గా మనవాళ్ళకి మోటుతనం ఎక్కువనీ, అదే విదేశీయులైతే నాజూగ్గా, నలక్కుండా చూసుకుంటారని చెప్తోంది.